# బైబిలు కావించిన గొప్ప బోధలు

బైబిల్లో నేర్పించబడిన గొప్ప బోధలకు మానవ అతీత శక్తి మూలమని సూచిస్తున్నాయి.

## దేవుని గూర్చిన బోధ

దేవత్వాన్ని గూర్చిన బైబిలు వర్ణన గంభీరమైన, ఆదర్శవంతమైన సమస్తాన్ని గౌరవిస్తుంది. బైబిలు దేవుడు, స్థానిక, గోత్రిక, లేక పట్టణపు దేవతయైయుండక, ఆయన ఆకాశమునకును భూమికిని సృష్టికర్తయై ఉన్నాడు. బైబిలు దేవుడు యిత్తడి, ఇనుము, కఱ్ఱ, రాయితో చేయబడి – "చూడను, వినను లేక గ్రహించనివాడును" కాక (దానియేలు 5:23) – సర్వమునెరిగిన ఆత్మయైయున్నాడు. అసూయ, పగ, కామేచ్ఛ లేక అన్యదేవతలకు ఆరోపింపబడినట్టు యితర అవినీతి కార్యములకు ఆయన లోనైనవాడు కాడు. అయితే, బైబిలు దేవుడు దుష్టత్వము లేనివాడు; "ఆయన నిర్దోషియై నమ్ముకొనదగిన దేవుడు. ఆయన నీతిపరుడు, యథార్థవంతుడు" (ద్వితీయో. 32:4). దేవుడు ప్రేమ స్వరూపియై ఉన్నాడు. ఆయన శిక్షింపవలసి వచ్చినప్పుడు, అది ఆయన వేదనకు మూలమైయుంటుంది. మానవాళి అంతటికి ఆయన గొప్ప దయగల తండ్రియై, మానవ క్షేమమునందు తన హృదయ చింతన కలవాడైయున్నాడు.

స్వయంగానే, సకల దేశముల జనులు, ప్రతి తరంలోను దేవతలనారాధించారు. దేవునిలో స్వతసిద్ధంగా ఉన్న లక్షణాలు వారి దేవతలలో ఎటు చూచినా కన్పించవు. మానవ కల్పితములగు దేవతలకును బైబిలు దేవునికినిగల వ్యత్యాసాన్ని బట్టి, అలాటి అధికుడైన దేవుడు మానవ మూలమునుండి వచ్చినవాడు కాదనడానికి బలమైన సూచన ఉంది. బైబిలు లేఖకులు తాము కల్పించలేని దేవుని గూర్చిన భావన కలిగినవారైనయెడల, మానవాతీతమైన సహాయమును వారు పొంది ఉండాలి.

## మానవుని గూర్చిన బోధ

దేవుని గూర్చిన బైబిలు బోధ గంభీరమైన, ఆదర్శవంతమైన దాన్నంతా ఎలా గౌరవిస్తుందో, అలాగే మానవుని గూర్చిన బోధయు వానిలో లోపాలున్నా, అతన్ని ఘనపరుస్తుంది. మానవుని స్వభావాన్ని బైబిలు అతి ఘనంగా చిత్రించడం మాత్రమే

గాక, బహు ఆకర్షణీయంగా కూడా సూచిస్తుంది.

### దేవుని స్వరూపములో ఉండియు, పాపం చేసేవాడు

బైబిల్లో నరుడు జంతు సృష్టికంటే అధికుడుగా పేర్కొన్నారు. అతడు దేవుని స్వరూపంగా గౌరవించబడ్డాడు; దేవదూతలకంటె అతడు కొంచెము తక్కువవాడుగా చేయబడ్డాడు. ఏదియెలాగున్నా, నరుడు మిడుతవలె అల్పుడని, పాప భరితుడై ఉన్నాడని బైబిలు సూచించింది. ఈ ద్వంద్వ దృక్పథం మానవునికి తన ప్రాముఖ్యతను, తన పాపమును తెలుసుకొనుటకు దోహదం చేస్తుంది. తక్కువవాడని క్రుంగిపోకుండగనో, అహం భావంతో అతడు రెచ్చిపోకుండగనో యిది వానిని నిలుపుతుంది. నరుడు ప్రేమింపబడి, అభినందింప బడిన వాడుగాను, అదే సమయంలో పవిత్రత, పరిశుద్ధత లేనివానిగాను బైబిలు చూపుతుంది. నరజాతి యొక్క ఈ ద్వంద్వ అవలోకనము ప్రత్యేకించి క్రీస్తు మరణంలో స్పష్టంగా ఉంది: అంచనా వేయలేని విలువ, లెక్కింప జాలనంత దోషము మాత్రమే సిలువ వేయబడడం యొక్క అవసరాన్ని తెలుపుతుంది.

### నీతిని ఎన్నుకునే స్వేచ్ఛ

దేవుడు నరుని ఒక యాంత్రిక మనిషిగా అంటే సంపూర్ణంగా యాంత్రికంగాను, తీర్మానింపబడినవాడుగా చేసియుండగలిగేవాడే, కాని తాను నిర్మించిన నరుడు తప్పు ఒప్పులను కోరుకొనడంలోను, సాతానునో లేక దేవునినో సేవింప కోరుకొనే వానిగాను సంపూర్ణ స్వాతంత్ర్యం గలవాడై యుండాలనేది ఆయన తీర్మానమైయుంది. ముందు తీర్మానము, విధి అనే వాటికి భిన్నంగా, తన ప్రవర్తనకు నరుని బాధ్యునిగాను, తన గమ్యాన్ని తాను నిర్ణయించుకొనేవాడైయున్నట్టును బైబిలు చూపింది.

### మానవ సమానత్వము

బైబిలు ప్రకారం జాతి ఆధిక్యత లేదు, కాని ఒక గుంపు జనులు గొప్పవారని చెప్పుకొనడం పరిపాటియయ్యింది. తక్కిన అనేక దేశ జనులతో, యూదులు జాతి ఆధిక్యత అనే దోషంలో పడిపోయారు. మెస్సీయాను లోకంలోనికి తెచ్చే పనిలో దేవుడు యూదులను ఎన్నిక చేసికొన్నాడు, కాని యూదులు తక్కిన జనములకంటే అధికులని మాత్రం కాదు. ఈ సందర్భంలో, వారు తక్కిన జనములకంటె అధికులమని తలంచకూడదని దేవుడు ప్రత్యేకించి వారిని హెచ్చరించాడు. అయినా, తమ్మును తాము హెచ్చించుకొన్నారు.

అలాగే, యితరులు అనాగరికులైనట్టు గ్రీకుదేశస్థులు వర్గీకరణ చేశారు. అలాగే తక్కువవారిని లోబరచుకొనే తప్పనిసరియనే పోరాటంలో తాము యజమానులైయున్నట్టు రోమీయులు నమ్మేవారు. వారి దృష్టిలో, రోమీయులు కానివారు కేవలం వారికి శత్రువులై ఉండి, జయింపబడవలసినవారుగా కన్పించేవారు.

జాతి పోరు తప్పదు అన్నట్టు నరునిచే భావింపబడింది. మానవాళికి ఒకే ఒక మతం ఉండాలనే మనోదృష్టి కలిగియున్నందున అది విజయం సాధించే నిరీక్షణ

కలిగియుండలేదని సెల్సస్ అనే రెండవ శతాబ్దపు విద్యావంతుడు, యుక్తిపరుడైన అవిశ్వాసి అన్నాడు.

జర్మన్ దేశీయులు ఆర్యుల జాతి ప్రతినిధులని, లోకాన్ని వారు వెయ్యి సంవత్సరాలు ఏలుబడి చేస్తారని అడాల్ఫ్ హిట్లర్ తన అనుచరులను ఒప్పించాడు. 1940ల్లో, జర్మన్ సర్వ మానవకోటికి ఉదయ సూర్యుడై ఉంటుందని జపాను దేశస్థులు స్థిరంగా విశ్వసించ లేదు.

జనుల ఆలోచన సంగతి ఎలాగున్నా, ఒక్క మనిషినుండే దేవుడు ప్రతి జాతి మనుష్యులను నిర్మించినట్టు బైబిలు చిత్రిస్తుంది. మనుష్యులందరికొరకు యేసు మృతి పొందినట్టు అది బోధిస్తుంది. "దేవుడు పక్షపాతికాడు" అనే సత్యం (అపొ. 10:34) నమ్మదగినదైనట్టు అది ముద్ర వేస్తుంది. విశ్వ మానవ సహోదరత్వం అనేదాన్ని నరులు అనుసరించలేదు, కాని వివేచనా పూరితంగా దాన్ని తప్పుగా రుజువు చేయలేరు. యూదులు ఈ సిద్ధాంతాన్ని ఆరంభించినవారు కానందున, అది కేవలం మానవ మాత్రమైనది కానట్టయితే – బైబిల్లో ఈ భావనను ఎక్కడనుంచి ఎలా పొందగలం.

## కర్తవ్యాన్ని గూర్చిన బోధ

మానవ స్వభావాన్ని గూర్చిన బైబిలు ఉపదేశము సాధారణమైన చింతనను సూచించదు గనుక, మానవ కర్తవ్యాన్ని గూర్చిన బైబిలు బోధ బహు ఉన్నతమైన భావనను తెలియజేస్తుంది. మానవ కర్తవ్యమంతా రెండు గొప్ప ఆజ్ఞలలో సంక్షిప్తం చేయబడింది: దేవునిపట్ల ప్రేమ, పొరుగువానిపట్ల ప్రేమ. ఈ రెండింటిమీదనే బైబిలు ఆజ్ఞలన్నియు వ్రేలాడుతున్నాయి (మత్తయి 22:36-40).

### దేవునిపట్ల ప్రేమ

బైబిలు ప్రకారం, నరుని సృష్టికర్తయు మరియు పరలోకపు తండ్రియునైన వానియందు ఒకని ప్రధానమైన ప్రేమయు, నమ్మకమును కేంద్రీకృతమైయుండాలి. ఒకని స్నేహితులు, ఒకని దేశము, ఒకని కుటుంబముపట్ల చూపే నమ్మకానికి ముందుగా దేవునిపట్ల వాని ప్రేమ నిలవాలి. చేయదగినది ఏది అనేదానికంటే, దేవునియెదుట సరియైనది ఏది అనేది మన చర్యలను నిర్ణయించునదై ఉండాలి. బైబిలును నమ్ముతున్నాం అని చెప్పేవారి మధ్య అనుసరింపబడని భక్తి ప్రమాణాన్ని యిది ప్రాతినిధ్యం చేస్తుంది. దేవుడు ద్వితీయ స్థానాన్ని తీసికొనడు.

దేవుణ్ణి హృదయ పూర్వకంగా ప్రేమించేవాడు దుష్ట ప్రభుత్వానికి కూడా లోబడి ఉంటాడు. హింసను కూడా అతడు ఆనందించుతూ; ప్రతి పరిస్థితిలోను తృప్తి కలిగి కృతజ్ఞతగలవాడైయుంటాడు. అతని ఆలోచనను శుద్ధముగాను, నిర్దోషంగాను, ఉంచుకుని తనకు తాను ఇష్ట పూర్వకంగానే ఉపేక్షించుకుంటాడు.

**పొరుగువానిపట్ల ప్రేమ**

దేవునిపట్ల ప్రేమ కనుపరచడం ఎంత అవసరమున్నా, తన పొరుగువానిని ప్రేమించని వాని యొద్దనుండి ఆ ప్రేమను దేవుడు నిరాకరిస్తున్నాడని బైబిలు సూచిస్తుంది. ఆకలిగా ఉన్నవానికి ఆహారం పెట్టడం, బాధలోనున్నవారిని ఆదుకొనడం, సమాజంలో తృణీకరింప బడినవారిని ఆదరించడంలాటి క్రియల ద్వారా అది నిజ రూపాన్ని దాల్చుతుంది. పగ తీర్చుకొనేదానికంటే అది శత్రువుపట్ల ప్రేమను కోరుతుంది. మేలుచేత అది కీడును జయిస్తుంది. తన సొంత అవసరానికి ముందు ఇతరుల అవసరాలను నిలపడం, వినయం కలిగియుండడం వంటివి కోరబడతాయి. తన పొరుగువానిపట్ల అనుసరించవలసిన బైబిలు యొక్క నైతిక చట్టం ఎంత శ్రేష్ఠమైనదంటే, వాస్తవానికి చాలా తక్కువ మందిచే అది అనుసరింపబడుతుంది.

**సదుపయోగముకాని గుణములు బహిష్కరించబడ్డాయి**

మనిషిని గూర్చిన బైబిలు బోధ, ప్రత్యేకించి క్రొత్త నిబంధనలో, శ్రేష్ఠమైన ప్రతిదానిని కొనియాడడం మాత్రమేగాక, గుర్తించదగినట్టు అన్య మతములలో పొగడబడే గుణ లక్షణాలను అది బహిష్కరిస్తుంది. వీటిలో భౌతికమైన పరాక్రమము, దేశభక్తి, స్నేహము చేర్చబడ్డాయి. భౌతిక ధైర్యానికి సంబంధించి, తన కత్తి ఒరలో పెట్టమని ప్రభువు పేతురునకు ఆజ్ఞాపించి, కత్తిచే జీవించేవారు కత్తిచేత నశించిపోతారని ఆయన వివరించాడు (మత్తయి 26:52). బల ప్రయోగము మంచిని చేయదు. తిరిగి ప్రతికీడు చేయడంకంటే, మేలు చేసి శ్రమ అనుభవించుట మంచిది. దేశభక్తికి సంబంధించి, ఒకడు తన దేశాన్ని ప్రేమించినా, పరలోకపు పౌరత్వానికి నమ్మకంగా ఉండడం దానికి మించినదై యుండాలి. స్నేహానికి సంబంధించి, ఒకడు తన స్నేహితుని కొరకు చనిపోవడానికి యిష్టపడినా, దేవుని సత్యం కొరకు ఆ స్నేహితులు నిలువనంత కాలం, స్నేహబంధం మీద సత్యము ప్రముఖ స్థానాన్ని ఆక్రమించాలి. దేవుని సత్యం కొరకు ఒకడు ఎంతగా సమర్పించు కోవాలంటే, అవసరమైతే స్నేహాన్ని సహా వదులుకోవలసివస్తుంది. “ఒక మనుష్యుని యింటివారే అతనికి శత్రువులగుదురు” (మత్తయి 10:36).

ధైర్యము, దేశభక్తి, స్నేహము అనేవి కొన్ని ప్రాంతాల్లో, ఏదియెలాగున్నా, అతి శ్రేష్ఠమైన ప్రవర్తనాంశాలలో, ఈ సత్ లక్షణాలు సహా పరిమితి చేయబడ్డాయి. మానవ సద్గుణాలనుండి మనుష్యులు తొలిగినప్పుడు, దేవుణ్ణి తన సింహాసనంనుండి దింపివేసినట్టే. ఈ మూడు గుణగణాలు (లేక యింకా ఏదైనా) సృష్టికర్తకు చూపవలసిన నమ్మకత్వంతో సంఘర్షించి నప్పుడు, అవి సద్గుణాలుగా ఉండడానికి బదులు దుర్గుణాలుగా రూపొందుతాయి.

## ముగింపు

దేవుని గూర్చియు, మానవ స్వభావము లేక తత్వమును గూర్చియు, మానవుని కర్తవ్యాన్ని గూర్చియు లేఖనాల్లో చెప్పబడిన గొప్ప సిద్ధాంతాలను, (ఆత్మ) సహాయం లేని నరులు రూపించలేరు. ఆత్మ సహాయం లేని నరులు ఈలాటి బోధలను ఉత్పత్తి

చేయలేదనడానికి స్థిరమైన రుజువు ఉంది. గనుక, బైబిలు యొక్క మానవాతీత ఆరంభానికి లేక మూలానికి ఈ బోధలు అంతర్గత రుజువులుగా నిలిచాయి.

తన దినాల్లో ప్రభువు యొక్క బోధలు జనులమీద ఎలాటి ప్రభావాన్ని కనుపరచాయో బైబిలు బోధలయొక్క అంతర్ దృష్టి, అధికమైన అదే ప్రభావాన్ని నేడును కలిగియున్నాయి. నజరేతులోని ఆయన పొరుగువారు ఆయన ప్రజ్ఞకును (ప్రత్యుత్తరాలకు) మాటలకును చాలా ఆశ్చర్యపడ్డారు. ఆయన అంత వివేకముగాను, వివరంగాను, ఎలా ఉండగలిగాడో వారు గ్రహింపలేకపోయారు. "ఈ సంగతులు ఇతనికి ఎక్కడనుండి వచ్చెను? ఇతని కియ్యబడిన ఈ జ్ఞానమెట్టిది?" అని వారు చాలా ఆశ్చర్యంగా చెప్పుకున్నారు (మార్కు 6:2). ఆయన వారి సొంత గ్రామమునుండి వచ్చిన యువకుడని మాత్రమే వారికి తెలుసు; వారికి ఆయన తల్లిదండ్రులనబడినవారు, తన సహోదరులు, తన సహోదరీలు తెలుసు; అతని జీవితకాలమంతటిని వారెరుగుదురు. ఆయన బడికి పోలేదని వారికి తెలుసు. ఆయన ఒకవేళ బాగుగా చదువుకున్నా, తన ముప్పైకంటె రెండంతలు వయస్సుగల వారికంటెను మించిన తెలివిని ప్రదర్శిస్తున్నాడు. వారి ప్రశ్నలకు వారికి జవాబులు లేవు.

అలాగే, అవిశ్వాసులకు అదే ప్రశ్నలకు నేడు జవాబులు లేవు: "ఈ సంగతులు ఇతనికి ఎక్కడనుండి వచ్చెను? ఇతనికియ్యబడిన ఈ జ్ఞానమెక్కడిది?" క్రీస్తు జననమునకు ఎనిమిది శతాబ్దాలకు ముందు పలుకబడిన ప్రవచన వాక్యాలను అంగీకరించిన వానికి – జ్ఞానవివేకములకు ఆధారమగు ఆత్మ, ఆలోచన బలములకు ఆధారమగు ఆత్మ ఆయనమీదికి వచ్చినందున, ఆయన ఈ అసాధారణమైన పలుకులు పలికినట్లు గ్రహింపు అవుతుంది (యెషయా 11:2). లేకుంటే, ఆయన జ్ఞానమునకు కారణం ఆనాడు ఎలాగో రెండువేల సంవత్సరాలు గడిచిపోయిన తరువాత నేడును అలాగే గూఢమైన మర్మంగా మిగిలిపోయి ఉండేదే.

ప్రభువైన యేసుయొక్క వ్యక్తిగతమైన పలుకులు మానవ మూలములు కావని సాక్ష్యమిస్తున్నాయి. వాస్తవానికి, బైబిలు అంతటిలో ఉన్న బోధలు, మానవ జాతికి ప్రయోజనకరంగా ఉండడంలో ఏకైకమైనవై, దైవికమైన మూలాన్ని అవి సూచిస్తున్నాయి. "ఈ మనుష్యునికి ఈ జ్ఞానము ఎక్కడనుండి వచ్చింది?" అనే ప్రశ్నకు జవాబు, బైబిలు మానవునికంటె అతీతమైన మూలంనుండి రాలేదనే వానికి యిచ్చినది కాదు. ఏదియెలాగున్నా, "ఈ బోధలు దేవునినుండి వచ్చాయి" అనే సులభమైన జవాబు బైబిలు బోధలు కలిగిస్తున్న ప్రభావాన్ని గూర్చి తార్కికంగా ఆలోచించేవానికి వస్తుంది.